**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ.15-11-2017.**

# గృహహింస కేసులో నిందితునకు జైలు శిక్ష మరియు జరిమానా

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని నున్న పోలీస్‌స్టేషన్ పరిధిలో 2013వ సంవత్సరంలో **క్రైం.నెం.698/2013 సెక్షన్ 498 (ఎ), 306, ఐ.పి.సి** మరియు 3, 4 డి.పి. యాక్ట్ కేసులో నిందితులైన 1) షేక్ అల్లా బక్షు (30), 2) షేక్ ఖైరున్‌బీ (55), 3) షేక్ రహమ్ తున్నీసా (27)లకు ఈ రోజు అనగా ది.15.11.2017న 5వ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి గారు నిందితులకు ఎ-1కు 10 సం॥ జైలు శిక్ష మరియు రూ.3,500 జరిమానా, ఎ-2కు 3 సం॥ జైలు శిక్ష మరియు రూ.2,500 జరిమానా, ఎ-3కు 3 సం॥ జైలు శిక్ష మరియు రూ.2,000 జరిమానా విధించడం జరిగింది.

వివరాల్లోకి వెళితే.. విజయవాడ, గంగూరుకు చెందిన యమ్.డి.ఇస్మయిల్ తనకుమార్తె అయిన నసీమా అలియాస్ నసీమున్నీసా (26)కు విజయవాడ, దుర్గాపురానికి చెందిన షేక్ అల్లా భక్షుకు 2006వ సవంత్సరంలో పెద్దల సమక్షంలో వివాహం జరిగింది వారికి ఒక పాప సంతానం తన భర్తకు ఇచ్చిన కట్నం చాలలేదని వేదిస్తు అదనంగా కట్నం తీసుకుని రమ్మని శారీరకంగాను మానసికంగా వేదిస్తుండగా దానికి తన భర్త గారి అమ్మగారు మరియు చెల్లెలు సహకరించి ఆమెను వేదించుటవలన ది.27.07.2013వ తేది ఇంటిలో ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకుని చనిపోయినది. ఈ క్రమంలో తన తండ్రి అయిన ఇస్మయిల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నున్న పోలీసువారు కేసు నమోదు చేసి ఎస్.ఐ శ్రీ వి.జగదీష్ చంద్రబోస్ గారు దర్యాప్తుచేసినారు.

దర్యాప్తులో భాగంగా నిందితులైన 1) షేక్ అల్లా బక్షు (30), 2) షేక్ ఖైరున్‌బీ (55), 3) షేక్ రహమ్ తున్నీసా (27)లపై కేసు నిరూపించ బడటంతో ఈ కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యుటర్ ప్రాసిక్యుషన్ తరుపున శ్రీ గరిమెళ్ళ దైవప్రసాద్ గారు, సి.యమ్.ఎస్ పోలీసువారి సహకారంతో, 13 మంది సాక్షులను విచారించి ముద్దాయిలపై నేరం ఋజువైనందున, 5వ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి శ్రీమతి ఎమ్.బబిత గారు ఈ రోజు అనగా ది.15.11.2017న నిందితులకు ఎ-1కు 10 సం॥ జైలు శిక్ష మరియు రూ.3,500 జరిమానా, ఎ-2కు 3 సం॥ జైలు శిక్ష మరియు రూ.2,500 జరిమానా, ఎ-3కు 3 సం॥ జైలు శిక్ష మరియు రూ.2,000 జరిమానా విధించడం జరిగింది.

---xx---